# ప్రభాత సమాచారం

Digital Edition

తెలంగాణ తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

గురువారం | 10 అక్టోబర్ 2024 | 8 పేజీలు


## పోటెత్తిన భక్తజనం



### కాళరాత్రి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

- మూల నక్షత్రం సందర్భంగా తరలివచ్చిన వేదిలాది మంది భక్తులు
- అక్షరాభ్యాస మండపాలు ఘనంగా అక్షరాభ్యస పూజలు
- అమ్మవారిని దర్శికున్న పలువురు ప్రముఖులు..
- శ్రీ సరస్వత్యే నమ నామ స్మరణతో మారుమోగిన బాసర క్షేత్రం
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఆలయాధికారులు - వివరాలు8లో



# అడవి బిడ్డల బతుకులు మార్చేందుకు కొత్త పుంతలు

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

- జీవన ప్రమాణాల మార్పునకు ప్రత్యేక చర్యలు
- జైనూర్ బాధితురాలికి అండగా ఉంటాం
- ఏజెన్సీ ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పేందుకు ఆదివాసీ పెద్దలు కృషి చేయాలి
- ఐటీడీఏలను మరింత బలోపేతం చేసి గిరిజనులకు మరిన్ని సంక్షేమ పథకాలు
- స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు, ఐటిఐ కళాశాలను అప్‌గ్రేడ్ చేస్తాం
- ఏజెన్సీ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరిస్తాం
- ఆదివాసీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



## అండగా ఉంటా.. అధైర్యపడొద్దు..!

జైనూర్ సంఘటన నేపథ్యంలో చోటు చేసుకొన్న పరిణామాలపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ పెద్దలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక సమావేశంలో సీఎంతో సహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. జైనూర్ ఘటన అనంతరం చోటు చేసుకొన్న పరిణామాలు, గిరిజన సంక్షేమం, అభివృద్ధి తదితర అంశాలను సీఎం రేవంత్ రెడ్డి ఆదివాసీ పెద్దలతో చర్చించారు. ఏజెన్సీ ప్రాంతంలో నెలకొని ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొంటామని సీఎం రేవంత్ రెడ్డి అభయమిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు ఆదివాసీ పెద్దలు కృషిచేయాలని కోరారు. జైనూర్ ఘటన బాధితురాలకి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఆమెకు సత్వరమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని అన్నారు.





### నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ కమిటీల ఖరారు

# విధేయతకు పెద్దపీట

- నిర్మల్ చైర్మన్‌గా సోమ భీమ్ రెడ్డి
- సారంగాపూర్ చైర్మన్‌గా అబ్దుల్ హాది
- డీసీసీ నేత శ్రీహరి రావు అనుచరులకు అవకాశమిచ్చిన అధిష్టానం
- జీవో నెంబర్లు 753, 755 జారీ చేస్తూ ఉత్తర్వులు..
- తాజా నియామకాలతో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం

నిర్మల్ జిల్లాలోని కీలకమైన నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జీవోలు జారీ చేసింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు సన్నిహితులుగా వ్యవహరిస్తున్న ఇద్దరు నేతలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దపీట వేసింది. శ్రీహరి రావు సూచన మేరకు రెండు మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమిస్తూ ఉత్వర్తులు జారీ చేసింది. నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సోమ భీమ్ రెడ్డి, సారంగాపూర్ చైర్మన్‌గా బ్దుల్ హాదిలు నియామకమయ్యారు. శ్రీహరి రావు తనను నమ్ముకున్న వారికి పెద్దపీట వేశారన్న పేరు పొందారు. తాజా నియామకాలతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భగీరథ ట్యాంకులో వానర కళేబరాలు

- కుభీర్ మండలం నిగ్వ గ్రామంలో భగీరథ ట్యాంకులో బయటపడ్డ వానర కళేబరాలు
- ట్యాంకులో వానరాలు చనిపోయి వారం రోజులుకుపైగా దాటినట్లు సమాచారం
- వారం రోజులుగా గ్రామస్తులు ఈ నీరే సరఫరా

- వివరాలు3లో









### రోడ్డు ప్రమాదంలో

# తండ్రీకొడుకుల దుర్మరణం

- పది నిమిషాల్లో ఇంటికి చేరుతామనగా ప్రమాదం..
- తల్లీ, కూతుళ్లకు తీవ్రగాయాలు
- అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన కారు
- తురాటి గ్రామ శివారులోని నిర్మల్ - బైంసా రహదారిపై ఘటన
- లోకేశ్వరం మండలం మన్మధ్ గ్రామంలో విషాద ఛాయలు

-వివరాలు మెయిన్, 2వ పేజీలో

## ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



## పండుగలను సంతోషంగా జరుపుకోవాలి

ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



## బీజేపీ ప్రభుత్వంతోనే రహదారులు అభివృద్ధి

ఎంపీ నగేష్, ఎమ్మెల్యే రామారావు పటేల్

ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి కాటన్ కార్పొరేషన్, వ్యవసాయ మార్కెటింగ్ తదితరులతో పాటు జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో 3 లక్షల 30 వేల ఎకరాలలో రైతులు పత్తి సాగు చేస్తున్నారని, 23 లక్షల క్వింటాళ్లకు పైగా పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాలో 17 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రభుత్వం పత్తి మద్దతు ధర క్వింటాల్ కు 7 వేల 521 రూపాయలుగా నిర్ణయించిందని తెలిపారు. అగ్నిమాపక, విద్యుత్, తూనికలు కొలతల శాఖల అధికారులు జిన్నింగ్ మిల్లులను సందర్శించి సౌకర్యాలపై నివేదిక అందించాలని ఆదేశించారు. జిన్నింగ్ మిల్లు యజమానులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రక్షణ చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. మిల్లుల్లో పత్తి నిల్వ పేరుకుపోకుండా చూడాలని, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నవంబర్ మొదటి వారంలో పత్తి మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన మేర పత్తి కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.



## బీజేపీ ప్రభుత్వంతోనే రహదారులు అభివృద్ధి

**రూ.30 కోట్లతో డబుల్ లైన్ రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే**



**ముథోల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి పెద్ద పీట వేస్తామని ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి వాస్తాపూర్ గ్రామం వరకు సి. ఆర్.ఎఫ్. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.30 కోట్లతో రహదారి నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 14 గ్రామాలకు సౌకర్యార్థం కేంద్రం ప్రభుత్వం ద్వారా నిధులు తేవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో దశల వారిగా కేంద్రం నిధులతో రోడ్లను అభివృద్ధి పరుస్తామన్నారు. ఎంపీ నగేష్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి సడక్ యోజన, సిఆర్ఎఫ్. నిధులతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లాలో రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అత్యదిక నిధులు మంజూరు చేయటానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ హయాంలోనే జాతీయ రహదారులు, అంత రాష్ట్రీయ, రోడ్లు, గ్రామాల రోడ్లు ఎక్కువ నిర్మించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ్ రెడ్డి, ముథోల్ మండల బిజెపి అధ్యక్షుడు కోరిపోతన్న, నాయకులు రాజేష్ బాబు, నర్సాగౌడ్,సాంప్లీ రమెష్, సతీష్ రేడ్డి, తాటివార్ రమెష్, ధర్మపురి సుదర్శన్, శ్రీనివాస్, భూమేష్, సప్పటోల్ల పోతన్న పాల్గొన్నారు.

## వరిలో యాజమాన్య పద్ధతులను పాటించాలి

**జన్నారం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
వరి పంటసాగులో రైతులు యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని జన్నారం మండలంలోని పోన్కల్ క్లస్టర్ ఏఈఓ త్రిసంధ్య సూచించారు. బుధవారం క్లస్టర్ పరిధిలోని పలువురు రైతుల పొలాలను సందర్శించి వరి పంటను పరిశీలించారు. వరి పంట ఎదుగుదశలో ఉందని, గడ్డి పెరగకుండా సస్య రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తెగుళ్లు సోకితే అధికా రుల సూచనల మేరకు పురుగు నివారణ మందులు వాడాలని రైతులకు సూచించారు.



## ఉపాధి హామీలో అవినీతి



**ముథోల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని ప్రజా వేదికలో వెల్లడైంది.మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద బుధవారం మండల కేంద్రమైన ముథోల్‌లో ప్రజా వేదిక నిర్వహించారు.ఈ ప్రజా వేదికలో డి.ఆర్.డి.ఏ. పి.డి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో ఉపాధి పనులపై చర్చ కొనసాగింది.ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఇష్టరాజ్యాంగ పనులు చేపట్టారని సామాజిక సర్వే తనిఖీ బృందం ప్రజా వేదికలో వెల్లడించారు. కొందరు సభ్యుల ద్వారా అక్రమంగా డబ్బులు వసూలు చేశారని కూలీల ఆరోపించినట్లు సామాజిక బృందం నివేదికలో వెల్లడించారు. మండలంలోని పలు గ్రామాల్లో కూలీలు పనిచేసిన ఎంబి రికార్డు తక్కువ చేయడంతో కూలీ డబ్బులు రాక లబ్ధిదారులు నష్టపోయారని సభలో పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో పనులు చేయకున్నా బిల్లులు ఎక్కువ చేశారని ఆరోపణలు వచ్చాయి. టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో ఎంబి రికార్డ్ సైతం సక్రమంగా నిర్వహించకపోవడంతో అవకతవకలు జరిగాయని ప్రజా వేదికలో బహిర్గతమయ్యాయి. సమావేశం పూర్తయి వరకు ఫీల్డ్ అసిస్టెంట్ అందుబాటులో లేకపోవడంతో పి.డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పని విధానాలు మార్చుకొని అక్రమాలు జరగకుండా చూడాలని హెచ్చరించారు. ఫిర్యాదులు వస్తే రికవరీ తోపాటు సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. వారం రోజుల్లో రికార్డులను సరిచేసి పంపాలని మళ్లీ తనిఖీ చేస్తానన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు. ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
త్వరలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటరు జాబితాలో అర్హులైన వారు పేరు నమోదు చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా బుధవారం పేర్కొన్నారు. ఇందుకు ఫారం నెంబర్ 18, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఓటరు జాబితాలో తమ పేరు నమోదు కోసం ఫారం నెంబర్ 19 దరఖాస్తులు జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇందుకు నియోజకవర్గ పరిధిలో నివసస్తూ ఉండేవారు, నవంబర్ 8వ తేదీ 2024 కన్నా మూడేళ్ల ముందు భారత ప్రభుత్వం గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులు అయిన వారు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు పాస్ ఫొటో, ఆధార్, ఓటర్ కార్డు, నివాస ధ్రువీకరణ పత్రం, డిగ్రీ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ పత్రాలపై గెజిటెడ్ అధికారి ద్వారా ధ్రువీకరణ చేసుకొని ఉండాలని కోరారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో పేరు నమోదు కోసం నియోజకవర్గ పరిధిలో నివసిస్తూ ఉండాలని, నవంబర్1, 2024 కన్నా ముందు 6 సంవత్సరాల నుంచి మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో బోధిస్తూ ఉన్నవారు అర్హులని, దరఖాస్తు ఫారంలో పాస్ ఫొటో, ఆధార్, ఓటర్ కార్డ్ జిరాక్స్ తో పాటు నివాస ధ్రువీకరణ పత్రం, సంబంధిత పాఠశాల ఉన్నతాధికారి నుంచి అనుబంధం 2లో ధ్రువీకరణ పత్రం సమర్పించాలని కోరారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లోని పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోడానికి 6వ తేదీ వరకు గడువు ఉందని వెల్లడించారు. పట్టభద్రుల ఎన్ని కల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



## సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి

**జన్నారం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం సద్దుల బతుకమ్మ సందర్భంగా, ఆయా గ్రామాల కార్యదర్శులు బుధవారం ఏర్పాట్లను పూర్తి చేశారు. మండలంలో అన్ని గ్రామాల్లో సభ్యుల బతుకమ్మకు సంబంధించిన పనులను ఆయా గ్రామాల కార్యదర్శులు అధికారులు పనులను పూర్తి చేశారు. మండలంలోని రేండ్లగూడ గ్రామంలో కార్యదర్శి లకావత్ శ్రీనివాస్ పొన్కల్ మేజర్ గ్రామపంచాయతీ ఈవో రాహుల్ ఆ గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ.. బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు.



## డివైడర్‌ను ఢీకొట్టి యువకుడు మృతి

**బెల్లంపల్లి, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని కాలెక్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. మండలంలోని ఆకెనపల్లి గ్రామానికి చెందిన తోకల ప్రదీప్ (21) ద్విచక్రవాహనంపై వస్తు ఉండగా కాలెక్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై అదుపు తప్పి ఫుట్పాత్ను ఢీకొట్టాడు. దీంతో కిందపడిపోగా తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకుల దుర్మరణం

**లోకేశ్వరం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
విధులకు హాజరయ్యేందుకు బయలుదేరిన కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం కబళించడంతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కుటుంబ పెద్ద అతని కుమారుడు దుర్మరణం చెందగా భార్య కూతురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. లోకేశ్వరం మండలంలోని మన్మధ్ గ్రామానికి చెందిన సంగెం సురేష్ (27) అదే గ్రామంలో గల విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. దసరా సెలవుల్లో భార్యా పిల్లలతో పాటు అత్తగారి గ్రామం అయిన ఆదిలాబాద్ జిల్లా కుచులాపూర్ గ్రామానికి వెళ్లారు. ఈరోజు విధులకు హాజరయ్యేందుకు ఉదయం అత్తగారి ఇంటి నుంచి కారులో బయలుదేరిన ఆయన 10 నిమిషాల్లో గమ్యం చేరుతారనుకునేలోగా నర్సాపూర్ మండలంలోని తురాటి గ్రామ సమీపంలో నిర్మల్- భైంసా రహదారిపై కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో ఆయన కుమారుడు దీక్షిత్ కుమార్ (7) సంఘటనా స్థలంలోనే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన ఆయనతోపాటు భార్య, కూతురును చికిత్స కోసం నిర్మల్‌కు తరలించారు. ఇక చికిత్స పొందుతూ సంగెం సురేష్ మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.







## దుర్గా మాతను దర్శించుకు నేతలు

**కడెం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
ఎలగడప సారంగాపూర్ లింగాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి వద్ద జిల్లా యువజన కాంగ్రెస్ అధ్య టక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి మరియు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ లు కాంగ్రెస్ మండల శ్రేణులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూషణం, ముస్కు రాజు, ఎలగడప మాజీ ఎంపీటీసీ రమేష్, కోల శ్రీనివాస్ సలీం రహీం సుధాకర్ గంగాధర్ గౌడ్ సౌదాని రాజన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో
# రైతులకు ఇబ్బందులు

**బోథ్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కౌట(బి) గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న ఎస్.ఎస్. 10 నంబర్ గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి గత నాలుగు రోజులుగా విద్యుత్ సరఫరా లేదని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు. హెవీలోడ్‌తో తరచూ ఫీజులు కాలిపోతున్నాయని తరచూ విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుందని రైతులు అంటున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే సంబంధిత ట్రాన్స్‌ఫార్మర్‌ను సందర్శించి కరెంటు అంతరాయం లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కౌట (బి) గ్రామ రైతులు కోరుతున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల జిల్లా కార్యవర్గం ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి సంధ అశోక్ ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ మిన హాజ్ అలీ, అసోసియేట్ ప్రెసిడెంట్ గా నేరెళ్ల రాజేశ్వర్, వైస్ ప్రెసిడెంట్‌లుగా సంగోజ్ రవీందర్, దర్శనాల పద్మ, సెక్రెటరీగా ప్యాగ పోషం, జెంట్ సెక్రెటరీలుగా సుబ్బా సాయికృష్ణ, బెజ్జంకి ప్రియాంక, ట్రెజరరీగా వంశీకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బోట్ల శ్వేతా రాణి, పబ్లిసిటీ సెక్రటరీగా జి ప్రేమలత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కంది కిరణ్ కుమార్ ,ఆకుల శ్వేత ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికల కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు మహమ్మద్ మినహాజలి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు సమస్యల పై స్పందిస్తూ పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





## లా సెక్రటరీని కలిసిన బార్ అసోసియేషన్ నాయకులు

**బోథ్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్‌లోని సచివాలయంలో బుధవారం లా సెక్రటరీ టి. తిరుపతి ని బోథ్ బార్ సోసియేషన్ అధ్యక్షుడు వామన్ రావు, ప్రధాన కార్యదర్శి పంద్రం శంకర్‌లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బోథ్ సివిల్ కోర్టు భవన నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరించినం దుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను ప్రతికంగా సన్మానించారు.

# మిషన్ భగీరథ ట్యాంకులో వానర కళేబరాలు



### వారం రోజులుగా మండల వాసులకు ఇవే నీటి సరఫరా

**కుభీర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
మిషన్ భగీరథ నీళ్లు కలుషితంగా మారుతున్నాయి మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్ల కుభీర్ మండలంలోని నిగ్వ గ్రామ మిషన్ భగీరథ ఒహెచ్ఆర్ఎస్ ట్యాంకులో రెండు వానరకళేబరాలు బయటపడ్డాయి. స్థానిక గ్రామ పంచాయతీ మిషన్ భగీరథ సిబ్బంది గుర్తించకపోవడం వారి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనంగా మారింది. బుధవారం గ్రామస్తులు యాదృచ్ఛికంగా ట్యాంకును పరిశీలించగా విషయం బైటపడింది. ట్యాంకునీళ్లలో వానరాలు చనిపోయి అప్పటికే వారం రోజులు దాటినట్లు తెలుస్తుంది. దీంతో గ్రామస్తులు మృత కళేబరాలను బైటకు తీశారు. ఇది గత వారం రోజుల గ్రామస్తులకు ఏదావిధంగా మిషన్ భగీరథ మురికినీటిని సరఫరా చేశారు. అదృష్ట వశాత్తూ ఆ నీటిని త్రాగిన వారు అనారోగ్యం బారిన పడలేదు. కానీ త్రాగునీటి వనరుల నిర్వహణ పై గ్రామ స్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్షం వల్ల ప్రజారోగ్యం మంటగలిసే ప్రమాదం పొంచివుంది. కావున ఉన్నత అధికారులు ఇప్పటి కైన స్పందించి త్రాగునీటి ట్యాంకులో వానరకలెవరాలు బైటపడ్డ సంఘటన పై విచా రణ జరిపించి బాద్యుల పై చర్యలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలని నిగ్వా గ్రామస్తులు కోరుతున్నారు.



# పండుగలను సంతోషంగా జరుపుకోవాలి







## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
పండుగలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్ట రేట్‌లో శిశు, మహిళా, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, దాసరివేణుతో కలిసి హాజరయ్యారు. గౌరమ్మ, శారదాదేవి ప్రతి మలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్రపండుగ అయిన బతుకమ్మ ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ వేడుక ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిందని, సంస్కృతి సంప్రదాయా లను కాపాడుతూ పండుగలను సంతోషంగా జరుపు కోవాలని, భావితరాలకు అందించాలన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.54వేల విలువైన కలప పట్టివేత





**జన్నారం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని అలీనగర్ గ్రామంలో బుధవారం అనుమ తులు లేకుండా సేకరించిన టేకు కలపతో మంచాలు తయారు చేస్తున్నట్టు ముందస్తు సమాచారంతో అటవీ శాఖ అధికారులు దాడులు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ ఆర్ ఓ సుష్మ రావు తెలిపారు మండలంలోని అలీనగర్ గ్రామంలో మాత్రం నగేష్ ఇంటి వద్ద అక్రమ కలపటం మంచాలు తయారు చేసి విక్రయిస్తున్నా రని సమాచారంతో తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఆ కలపను స్వాధీన చేసుకున్నామని తెలిపారు. ఈ కలప విలువ సుమారుగా 54 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఎఫ్.ఆర్.ఓ సుష్మా రావు తో పాటు డి.ఆర్.ఓ తిరుపతి ఎఫ్.బి.ఓ లు శివకుమార్, కిరణ్మయి, మధుకర్, ఎఫ్.బి.ఓలు పరమేశ్వర్, తన్వీర్ పాష, లాలూ భాయ్ పాల్గొన్నారు.

## నటరాజ కళాక్షేత్రం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**జన్నారం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో బుధవారం రోజున నటరాజ కళాక్షేత్రం వ్యవస్థాపకులు డ్యాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగను సంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. బీర్పూర్ గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలలో నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు పాల్గొని నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY





# పోటెత్తిన భక్తజనం

## కాళరాత్రి అవతారంలో అమ్మవారి దర్శనం

**భక్తజనంతో పులకించిన క్షేత్రం - అక్షరాభ్యాస మండపాలు ఘనంగా అక్షరాభ్యస పూజలు - ఓం శ్రీ సరస్వత్యే నమనామ స్మరణతో మారుమోగిన బాసర**



**బాసర, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసర అమ్మవారి నిలయం బుధవారం ఓం శ్రీ సరస్వతి నమ నామస్మరణతో మారుమోగింది. అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్ర సరస్వతి పూజను పురస్కరించుకొని అమ్మవారి సన్నిధిలో తమ చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు జరిపిస్తే చిన్నారులు ఉన్నత విద్యావంతులు అవుతారని భక్తుల ప్రగాఢ నమ్మకం దీంతో తెలుగు రాష్ట్రాల నుండే కాక మహారాష్ట్ర కర్ణాటక ఒరిస్సా నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు.

**కళ రాత్రి అవతారంలో సరస్వతి అమ్మవారు**
దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు బుధవారం సరస్వతి అమ్మవారు కాలరాత్రి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు, వేద పండితులు అష్టోత్తర నామార్చన పూజ నిర్వహించి అమ్మవారికి కిచిడిని నైవేద్యంగా సమర్పించారు. కాలరాత్రి అవతారంలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**వేకువజామున రెండు గంటలకు అక్షరాభ్యాస పూజలు ప్రారంభం**
అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ సన్నిధిలోని అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ఆలయ అర్చకులు వేద పండితులు ముల నక్షత్ర పూజలు నిర్వహించి వేకువ జామన రెండు గంటలకు ఆలయ సన్నిధిలోని మూడు వెయ్యి రూపాయల ప్రత్యేక అక్షరాభ్యాస మండపాలలో, ఒకవంద యాభై రూపాయల అక్షరా భ్యాస మండపంలో ఆలయ అర్చకులు వేద పండితులు అక్షరాభ్యాస పూజలను వేదమంత్రాలతో ప్రారంభించారు. వేకువ జామునుండే భక్తులు చిన్నారులు అక్షరాభ్యాస పూజ దర్శన క్యూ లైన్ లో బారులు తీరారు. అక్షరాభ్యాస పూజ మండపలలో అర్చకులు చిన్నారులకు అక్షర స్వీకార పూజలు జరిపింది అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అర్చకులు వేద పండితులు ఒక్కో మండపంలో ముగ్గురు అర్చకులు చిన్నారులకు అక్షరాభ్యాస పూజలను నిర్వహించారు. ఆలయ పోలీస్ అధికార సమన్వయంతో అక్షరాభ్యాస పూజలు రెండు గంటలకే ప్రారంభించడంతో భక్తుల రద్దీ తాకిడి తగ్గింది. దీంతో భక్తులు చిన్నారులు అక్షరాభ్యాస పూజలను సాఫీగా జరిపించుకున్నారు. గత సంవత్సరం కంటే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది.

**క్యూలైన్‌లో చిన్నారులకు భక్తులకు పాలు, బిస్కెట్లు పండ్లు పంపిణీ**
దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి అక్షరాభ్యాస పూజలకు క్యూ లైన్లో ఉన్న భక్తులకు ఆలయం, దాతల తరఫున పాలు బిస్కెట్లు పండ్లను పంపిణీ చేశారు.

**పలువురు ప్రముఖుల పూజలు**
దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవార్లను ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, పాల్వాయి హరీష్ బాబు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు దర్శించుకుని పూజలు చేశారు.

**అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు..**
దేవీ నవరాత్రి ఉత్సవాలలో ఆలయం తరపున ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. హైదరాబాద్ కు చెందింస విజయ్ మాధవి సేవా అకాడమీ వారి బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి భరతనాట్యం భక్తులను అలరించాయి.. ప్రదర్శి ప్రదర్శన ఇచ్చిన కళాకారులను సన్మానించారు.

**రూ.30 లక్షల ఆదాయం..**
నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారి ఆలయానికి 30 లక్షల రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ విజయ రామారావు తెలిపారు. వేయి రూపాయల ప్రత్యేక అభ్యాసాలు 1621, సాధారణ అక్షరాభ్యాసలు 609, 2230 మంది చిన్నారులకు ఆలయ అర్చకులు అక్షరాభ్యాస పూజలు నిర్వహించారు.. సుమారు 30 వేల మంది భక్తులు అమ్మవాలను దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

**భారీగా పోలీసు బందోబస్తు...**
దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆలయ అధికారులు పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. బైంసా ఏఎస్పి అవినాష్ కుమార్, ముధోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో బాసర ఎస్ఐ గణేష్ సుమారు 200 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. 200 మంది స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సేవలు అందజేశారు.

**ఉచిత అన్నదానాల ఏర్పాటు...**
నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బాసర క్షేత్రానికి విచ్చేసిన భక్తులకు ఉచితంగా అన్నదానం ఏర్పాటుచేశారు. స్వచ్ఛంద సంస్థ సభ్యులు దేవస్థానం తరపున వేలాది మంది భక్తులకు అన్నదానాలు నిర్వహించారు.







# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

### ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ



**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు అందిన దరఖాస్తులను రికార్డులు సరి చూసి క్షేత్రస్థాయిలో సదరు ప్లాట్ల భౌగోళిక స్థితిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ కొరకు 7 వేల 698 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు.

నిషేధిత, ప్రభుత్వ భూములు, చెరువు శిఖం, వాగుల సంబంధిత భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళినప్పుడు దరఖాస్తుదారుడికి సమాచారం అందించి దరఖాస్తు సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించాలని తెలిపారు. సర్వే ప్రక్రియను త్వరగా పూర్తిచేసి తదుపరి కార్యచరణకు రికార్డు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి యశస్వి పథకం కోసం దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. వినోద్ కుమార్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
ప్రధానమంత్రి యశస్వి పథకం క్రింద ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. వినోద్కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు 9వ తరగతి నుండి 11వ తరగతి చదువుతున్న వారై ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 2 లక్షల 50 వేల రూపాయలకు మించి ఉండరాదని తెలిపారు. బి.సి., ఈ.బి.సి., డి.ఎన్.టి. విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోగా సంబంధించిన ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వినియోగంలో ఉన్న మొబైల్ నంబర్, మొబైల్ లింక్ చేయబడిన ఆధార్ నంబర్, ఎన్.పి.సి.ఐ. సీడింగ్ స్టేటస్ ఉండాలని, ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సాయినగర్లో కన్నుల పండువగ బతుకమ్మ సంబరాలు



**బోథ్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని సాయినగర్లో ఐసిడిఎస్ దన్నూరు సెక్టార్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు బతుకమ్మ సంబరాలను నిర్వ హించారు. ప్రత్యే కంగా గౌరమ్మ పూజ చేసి బతుకమ్మ ఆడారు. ఆడ బిడ్డలందరూ సంతోషంగా భక్తి భావనతో బతుకమ్మ సంబరాలను నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ లలిత, మంజుల, శారద, అంగన్వాడీ టీచర్, శాంత, అనిత ఈశ్వరి సుశీల పాల్గొన్నారు.

# నోట్ బుక్స్, పెన్సిల్లు పంపిణీ

**కాగజ్నగర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
అమ్మవారి మూలా నక్షత్రం పురస్కరించుకొని కాగజ్నగర్ పట్టణంలోని లక్ష్మీనారాయణ ఆలయంలో దుర్గామాత మండపం వద్ద శతచండి హోమంలో గుల్లపల్లి ఆనంద్, లావణ్య దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు మాజీ అధ్యక్షులు సిర్పూర్ నియోజక వర్గం మాజీ ఇంచార్జ్ సరస్వతి దేవి వద్ద పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు.



# బీజేపీ సభ్యత్వాన్ని ముమ్మరం చేయాలి

### అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నగేష్

**ముథోల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
బీజేపీ సభ్యత్వాన్ని ముమ్మరంగా చేయాలని అదిలాబాద్ ఎంపీ నగేష్ అన్నారు .బుధవారం మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిజెపి సభ్యత్వాన్ని తీసుకునే విధంగా కార్యకర్తలు శ్రద్ధ వహించాలి అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అన్ని వర్గాల వారికి అవగాహన కలిగించాలన్నారు .నరేంద్ర మోడీ అవలంబిస్తున్న విధానాలపై ముమ్మరంగా ప్రచారం చేయాలన్నారు. అదిలాబాద్ జిల్లాలో బిజెపి గెలుపు ముఖ్యం కాదని ప్రతి ఒక్కరు సభ్యత్వం పొంది ఉండాలని ఆయన సూచించారు. ఈనెల 15 లోపు సభ్యత్వాన్ని పూర్తి చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. బిజెపి



సభ్యత్వ నమోదులో ఎస్సీ, ఎస్టీ బీసీలకు ప్రాధాన్యత కలిగించాలన్నారు .ఈ సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ స్థానిక బిజెపి నాయకులు పదాధికారులు పాల్గొన్నారు.

### ధ్రువపత్రాల జారీ నిర్ణీత

# గడువులో పూర్తి చేయాలి

### కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా



**కాగజ్నగర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
వివిధ ధ్రువపత్రాల కొరకు చేసుకున్న దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి నిర్ణీత గడువులోగా ధృవపత్రాలను జారీ చేయాలని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. బుధవారం కౌటాల మండలం లోని తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు, భవనం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి నిబంధనల ప్రకారం జారీ చేయాలని తెలిపారు. ధరణి పోర్టల్ లో అందిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల సమన్వయంతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మైసమ్మ ఆలయంలో చండీ యాగం

### దర్శించుకున్న సివిల్ కోర్టు జడ్జి

**బెల్లంపల్లి, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
దేవీ నవరాత్రులు సందర్భంగా బెల్లంపల్లి పట్టణం లోని బంగారి మైసమ్మ అమ్మ వారి దేవాలయం లో చండియాగం పూజలను నిర్వహించారు. యాగానికి బెల్లంపల్లి సివిల్ కోర్ట్ జడ్జి జె.ముఖేష్ మరియు సీనియర్ న్యాయవాదులు పూజలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గెల్లి రాజలింగు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రావు, ,ప్రధాన కార్యదర్శి కె.కుమార్ స్వామి, ఆలయ ట్రెజరర్ అనుముల సత్యనారాయణ ,మరియు కమిటీ సభ్యులు ఎమ్.రమేష్, పి.శ్రీనివాస్, సాగర్ల స్వామి గారు,తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నిర్మల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ అధికారి రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రియదర్శిని నగర్, సాగర్ కాలనీ, మస్తాన్ దుబ్బ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలన్నారు.

# మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్య

**లోకేశ్వరం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
మతిస్థిమితం లేని ఓ మహిళల ఆత్మహత్య చేసుకున్నట్లు లోకేశ్వరం ఎస్ఐ అశోక్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం మండలంలోని మన్మద్ గ్రామానికి చెందిన కవిత (32) కొన్ని రోజులుగా మతిస్థిమితం లేక తరచూ అనారోగ్యానికి గురవుతోంది. సోమవారం సాయంత్రం పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

ప్రభాత సమాచారం
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# MOVIE TIME ప్రభాత సమాచారం




## సంయుక్త సింగిల్ గా..

మలయాళీ బ్యూటి సంయుక్త ఈసారి హీరోయిన్‌గా కాకుండా లేడీ ఓరియెంటెడ్ సినిమాలో కనిపించనుంది. ఈ భామ ఇప్పటికే వరుస ప్రాజెక్ట్‌లతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. గతేడాది భీమ్లా నాయక్ సినిమాతో హిట్ అందుకున్న అందాల చిన్నది ప్రస్తుతం నిఖిల్‌తో స్వయంభు అనే పాన్ ఇండియా సినిమా చేస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం పట్టాలమీద ఉండగానే మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను స్టార్ట్ చేసింది. సంయుక్త లీడ్ రోల్‌లో ఒక న్యూ ఏజ్ యాక్షన్ డ్రామా రాబోతుంది. హాస్య మూవీస్ బ్యానర్‌లో రానున్న ఈ చిత్రం బుధవారం పూజ కార్యక్రమాలు జరుపుకుంది. ఇక ఈ వేడుక ముఖ్య అతిథిగా వచ్చిన రానా దగ్గుబాటి క్లాప్ నివ్వగా.. నిర్మాతలు దిల్ రాజు, కోనా వెంకట్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఇక ఈ సినిమాకు యోగేశ్ దర్శకత్వం వహించబోతున్నాడు.

## మహేశ్ మూవీ షూటింగ్ పై క్లారిటీ

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29. ఈ సినిమా అప్‌డేట్స్ గురించి తెలుగు, తమిళం తోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తి కరంగా ఎదురుచూస్తున్నారు. డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి నుంచి గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్టుగా రాబోతున్న ఈ చిత్రం ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందనే దానిపై క్లారిటీ వచ్చేసింది. ఎస్ఎస్ఎంబీ 29 చిత్రీకరణ 2025 జనవరిలో మొదలు కానుంది. ఈ విషయాన్ని పాపులర్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ చెప్పడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. ఇంకేంటి మరి మహేశ్ బాబు నయా అవతార్‌లో సెట్స్‌పైకి ఎంట్రీ ఇవ్వాలంటే మరో మూడు నెలలు ఆగాల్సిందే. ఈ సినిమా కోసం ఇప్పటికే మహేశ్ బాబు మేకోవర్ పూర్తి చేసుకున్నాడని తెలిసిందే. మహేశ్‌బాబు లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తూ నెట్టింట సందడి చేస్తున్నాడు. ఈ ఫొటోలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి.ఇక ఈ మూవీ 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు ఇన్‌సైడ్ టాక్.



## బుసాన్‌లో కల్కి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన లాస్ట్ మూవీ కల్కి 2898 AD బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో మనం చూశాం. దర్శకుడు నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన సై ఫై మూవీలో ప్రభాస్ పర్ఫార్మెన్స్ టెర్రిఫిక్‌గా ఉండటంతో ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఇక ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా ఏకంగా రూ.1100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సినిమాకు ఇండియన్ ఫ్యాన్స్‌తో పాటు ఓవర్సీస్ ఆడియెన్స్ కూడా ఫిదా అయ్యారు. ఇక తాజాగా ఈ చిత్రాన్ని బుసాన్ ఫిలిం ఫెస్టివల్ 2024లో ప్రదర్శించారు. ఈ సినిమాకు అక్కడి ఆడియెన్స్ మంత్రముగ్ధులయ్యారు. ఈ సినిమాను చూసి వారు పూర్తిగా ఎంజాయ్ చేయడంతో, వారు సాలిడ్ రెస్పాన్స్ ఇచ్చారు.



## ఓటీటీలోకి పైలం పిలగా..

**'పిల్ల పిలగాడు'** అనే వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న సాయితేజ హీరోగా నటించిన తాజా చిత్రం 'పైలం పిలగా'. ఈ సినిమాలో కథానాయికగా పరేషాన్ ఫేం పావని కరణం నటించగా.. ఆనంద్ గుర్రం దర్శకత్వం వహించాడు. తెలంగాణ విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో లవ్& కామెడీ జానర్‌లో వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ఈటీవీ విన్‌లో దసరా కానుకగా ఈ సినిమా గురువారం నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.



## రాజేంద్ర ప్రసాద్ ను పరామర్శించిన ప్రభాస్

**సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్** ఇంట్లో విషాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. గుండెపోటుతో ఆయన కుమార్తె గాయత్రి గత శనివారం మృతి చెందింది. కూతురు పోయిన బాధలో ఉన్న నటకిరిటిని తాజాగా నటుడు రెబల్ స్టార్ ప్రభాస్ పరామర్శించాడు. అనంతరం రాజేంద్రప్రసాద్ కూతురు గాయత్రికి నివాళులు అర్పించాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.



ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY
07 | గురువారం । 10 అక్టోబర్ । 2024
https: epaper.prabhathasamacharam.com

# శ్రీ శిఖర్ కైలాష్ టెక్డి ఆలయాభివృద్ధికి కృషి చేస్తా

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండల శివారులో, మహారాష్ట్ర సరిహద్దుల్లో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శిఖర్ కైలాష్ టెక్డి శివాలయం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆలయాన్ని అన్ని విధా లుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఉన్నారు. బుధవారం ఆయన శ్రీ శిఖర్ కైలాష్ టెక్డి ఆలయా న్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. శ్రీ శిఖర్ కైలాష్ టెక్డి ఆలయం వరకు రూ.12కోట్లతో రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అటవీ అధికారుల అనుమతి కోసం చర్చలు జరుపుతున్నామన్నారు. వీలైనంత త్వరలోనే శ్రీ శిఖర్ కైలాష్ టెక్డిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పరమేశ్వరుని కృప బోథ్ మండల ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని మహాశివుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భక్తులు ఉన్నారు.



# పెసా చట్టంపై సమావేశం



**ఇచ్చోడ, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

పెసా చట్టంపై పంచాయతీ కార్యదర్శులతో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మణ్ సమావేశం నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టం, ప్రభుత్వాలు కల్పిస్తున్న చట్టాలను అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించాలని దీంతో పాటు పెసా చట్టంపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో చట్టాల పరిరక్షణ బాధ్యత అధికారులదేనన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేస్తున్న నర్సరీల పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. ఏపీఓ నరేందర్ గౌడ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కొలువును సాధించిన విద్యాకుసుమం

**బోథ్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

లక్ష్యసాధనకు పేదరికం అడ్డుకాదని, దృఢ సంకల్పం, అలుపెరుగని శ్రమ విజయం ముంగిట నిలిచేలా చేస్తాయని కౌట-బి గ్రామానికి చెందిన పేదింటి విద్యాకుసుమం రామెల్లి అధితి నిరూపించారు. ఇటీ-వలే ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో 75.63 మార్కులతో ఆదిలాబాద్ జిల్లా మొదటి ర్యాంక్ సాధించి ఉపాధ్యాయ కొలువును సాధించింది. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కౌట-బి గ్రామానికి చెందిన రామెల్లి సాయన్న, గంగాజమున దంపతుల కుమార్తె రామెల్లి అధితి. తండ్రి సాయన్న గ్రామంలోనే చిన్నపాటి ఫోటో స్టూడియో ను నడుపుతుండగా తల్లి గృహిణి. తల్లిదండ్రుల కష్టాన్ని చిన్ననాటినుండే గ్రహించిన రామెల్లి అధితి మొదటి నుండి చదువుల్లో ఉత్తమ ప్రతిభను చూపేది. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు కౌట-బి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే పూర్తి చేసుకుంది. 6వ. తరగతి లో జవహర్ నవోదయ విద్యాలయంకు ఎంపి-కై-కాగజ్ నగర్ లో ఇంటర్మీడియట్ వరకు చదివింది. అనంతరం ఉన్నత విద్య కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష లో ప్రతిభ చూపి కర్నాటక లోని మైసూర్ లో గల రీజినల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్(ఒఊ) లో ఇంటిగ్రే-టె-డ్ బిఏ, బీఈడీ ను పూర్తి చేసుకుంది. అనంతరం సీటె-ట్ లో అత్యుత్తమ స్కోర్ సాధించి డీఎస్సీ పరీక్ష రాయడానికి అర్హత సాధించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించి ఇటీ-వలే ఫలితాలు ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంక్ సాధించి ఎందరికో స్పూర్తిదాయకంగా నిలిచింది. చిన్న చిన్న చిన్న కారణాలతోనే కృంగిపోయి నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న నేటి యువతకు రామెల్లి అధితి సాధించిన ఈ విజయం స్పూర్తిదాయకం.కటిక పేదరికం సైతం తన సంకల్ప బలం ముందు తలవంచేలా చేసి అనుకున్న లక్ష్యాన్ని మొదటి ప్రయత్నంలోనే సాధించిన రామెల్లి అధితికి స్నేహితులు, గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలుపుతున్నారు.



# మున్సిపల్ శాఖ స్పెషల్ సెక్రటరీని కలిసిన కంది శ్రీనివాస్ రెడ్డి

**ఆదిలాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ శాఖ స్పెషల్ సెక్రటరీ దాన కిషోర్‌ను ఆదిలాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకరంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో దాన కిషోర్‌ను కలిసిన కంది శ్రీనివాస్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధుల కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# అమెరికాలోని కాన్సాస్ సిటీలో బతుకమ్మ సంబరాలు






**ఇచ్చోడ, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా సరే దేవుడిని పూజించాలన్నా ప్రార్థించాలన్నా.. పూలతో కొలుస్తారు.. కానీ ఆ పూలనే భగవంతుడి రూపంగ అమ్మవారి ప్రతిరూపంగ బతుకమ్మగా కొలువడమనేది ఒక్క తెలంగాణ సంస్కృతికే సొంతం. అమెరికాలోని లేక్‌వుడ్ మిడిల్ స్కూల్ ఆడిటోరియంలో బుధవారం ఆడపడుచులందరు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలూ ఆడుతూ బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకున్నారు. కన్సాస్ సీటీ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ వార్షికోత్సవ బతుకమ్మ, దసర వేడుకలు అంబరాన్ని అంటాయి.బతుకమ్మను విశ్వవ్యాప్తం చేయడంపైనా పలువురు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. రవి చకాటి పాడటం ఆడటం పురుషులను కూడా,స్త్రీలను ప్రోత్సహించడానికి పిలిపించారు.

ఈ కార్యక్రమం ముగిసే సరికి శక్తి అభిరుచితో మహిళలు బతుకమ్మ ఆట పాటలతో కొనసాగించి బాలికపాల్గొనడం కాకుండా, కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 500 మంది పైగా సంబరాల్లో పాల్గొన్నారు.

# విద్యారంగంలో వస్తున్న మార్పుల గమ్యం ఎటువైపు..?



## విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యాపరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం శ్యాముల్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో తెలంగాణ విద్యాపరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యారంగంలో వస్తున్న మార్పుల గమ్యం ఎటువైపు అనేదానిపై చర్చించారు. ఈ సందర్భంగా శ్యాముల్మాట్లాడుతూ.. విద్యారంగంలో కార్పొరేటకరణను ప్రోత్సహించే జాతీయ విద్యావిధానం ఎన్ఈపి 2020ని తిరస్కరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్లో 10% రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాలన్నారు. ఒకటో నుంచి మూడో తరగతి లకు అంగన్వాడీలో కలిపి ఆలోచన విరమించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉన్నత పాఠశాలను సెమీ రెసిడెన్షియల్ గా మార్చి అన్ని వసతులు కల్పించాలని, పాఠశాల, కళాశాల స్థాయిలో విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతల ఖాళీలు భర్తీ చేయాలన్నారు. కామన్ స్కూల్ విద్యావిధానాన్ని అమలు చేయాలని, నియోజవర్గంలో ఇంటర్నేషనల్ ఈ స్కూల్ ప్రతిపాదన వెంటనే ఉప సమరించుకోవాలన్నారు. సమావేశంలో డిటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ వుకోదర్ సాయినాథ్, టిపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి వెంకట నారాయణ, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి గణేష్, టీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, ఏఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, స్టూడెంట్స్ జెఏసి కన్వీనర్ రాహుల్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు తబ్రేజ్ ఖాన్, డిటీఎఫ్ నాయకులు సుధాకర్ నాగేందర్, దిలీప్, రాకేష్, అక్షయ్, దత్తు, వివిధ విద్యార్థి, సంఘాల నాయకులు ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నిమజ్జన ఉత్సవాన్ని నిర్వహించుకోవాలి



**ఇచ్చోడ, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

శాంతి సామరస్యంగా దుర్గా నిమజ్జన ఉత్సవాన్ని నిర్వహించుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమేష్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన దుర్గా మంటపాల నిర్వాహ కులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం జరిగే దుర్గా నిమజ్జన ఉత్సవాన్ని శాంతియుతంగా సామరస్యంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ రావు, ఎస్సై తిరుపతి, పంచాయతీ కార్యదర్శి సూర్య ప్రకాష్, పిఎస్ఐ ఫిర్ సింగ్‌తో పాటు మంటపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## జిరాక్స్ సెంటర్ల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆదిలాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని జిరాక్స్ సెంటర్ల యజమానులు వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆదిలాబాద్‌లో పత్తి సీజన్‌లో రైతుల సౌకర్యార్థం జిరాక్స్ సెంటర్ నిర్వహణకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు అక్టోబర్ 15లోగా వ్యవసాయ మార్కెట్ కమిటీలో సంప్రదించాలన్నారు. దరఖాస్తు రుసుము రూ.300 వ్యవసాయ కమిటీ కార్యాలయంలో చెల్లించి దరఖాస్తు ఫారాలు పొందాలని పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిరాక్స్ పేజీలను పరిశీలించడం జరుగుతుందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**ఇచ్చోడ, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గేర్జం గ్రామ సమీపంలో బుధవారం మధ్యాహ్నం ఎదురెదురుగా రెండు మోటార్ సైకిల్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని స్థానికులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు.



ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# అడవి బిడ్డల బతుకులు మార్చేందుకు కొత్త పుంతలు

- జీవన ప్రమాణాల మార్పుకు ప్రత్యేక చర్యలు
- ఏజెన్సీ ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పేందుకు ఆదివాసీ పెద్దలు కృషి చేయాలి
- ఏజెన్సీ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరిస్తాం
- ఆదివాసీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి





(ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి)

జైనూర్ సంఘటన నేపథ్యంలో చోటు చేసుకొన్న పరిణామాలపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ పెద్దలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్ లో సమావేశమయ్యారు.మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక సమావేశంలో సీఎంతో సహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. జైనూర్ ఘటన అనంతరం చోటు చేసుకొన్న పరిణామాలు, గిరిజన సంక్షేమం, అభివృద్ధి తదితర అంశాలను ముఖ్యమంత్రి ఆదివాసీ పెద్దలతో చర్చించారు. ఏజెన్సీ ప్రాంతంలో నెలకొని ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయమిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు ఆదివాసీ పెద్దలు కృషిచేయాలని కోరారు. జైనూర్ బాధితురాలకి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఆమెకు సత్వరమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని అన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచ్చేందుకు ప్రత్యేక పథకాలు చేపడుతామన్నారు. ఐటి డిఎలను మరింత బలోపేతం చేసి అభివృద్ధి,సంక్షేమ ఫలాలు గిరిజనులందరికి అందేవిధంగా చర్యలు తీసుకొంటామన్నారు. దసరా పండుగ తరువాత హైదరాబాద్ లోని సెక్రటేరియట్‌లో అన్ని శాఖల అధికారులతో ఆదివాసి పెద్దలతో, అన్ని ఆదివాసీ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి తక్షణమే ఆదివాసీల సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు.గతంలో ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలో సభను ఏర్పాటు చేశామన్నారు. ఐటీడీఏలను అభివృద్ధి పరచి ఆదివాసి గిరిజనుల సమస్యల పరిష్కారమయ్యేలా ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని, ఐటిఐ కళాశాలలను అప్ గ్రేడ్ చేసి ఆదివాసి యువతకు మెరుగైన విద్యను అందిస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రశాంతవంతమైన వాతావరణాన్ని నెలకొల్పడానికి ఆదివాసీ పెద్దలు కృషి చేయాలని,గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొమరం భీం మనువడు కొమరం సోనేరావ్,ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణ,ఆదివాసీ పెద్దలు, అన్ని సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులుగా ఎంపికైన అన్నదమ్ములు



**కాగజ్‌నగర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

2024 డీఎస్సీలో సిర్పూర్ (టి) మండలానికి చెందిన అన్నదమ్ములు మొహమ్మద్ హుజైఫా, మొహమ్మద్ హంజ ఎస్జీటీ, లాంగ్వేజ్ పండిత్ తెలుగు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు మండలంలోని లోనవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వీరు విద్యాభ్యాసం చేశారు. కాగా వీరి తండ్రి, పెదనాన్న, బాబాయిలు కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేశారు.

విలేకరులు
కావలెను
ప్రజాసమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బ్యూరో ఇన్‌చార్జీలు, జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ, డివిజన్ ఇన్‌చార్జీలతో పాటు మండల విలేకర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల అభ్యర్థులు సంప్రదించండి.
సయ్యద్ కరీం
ప్రధాన సంపాదకులు
ప్రభాత సమాచారం డిజిటల్ మీడియా
9440977660, 9110718194
ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక

## నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ కమిటీలకు చైర్మన్‌ల నియామకం

- నిర్మల్ ఏఎంసీ చైర్మన్‌గా సోమ భీమ్ రెడ్డి
- సారంగాపూర్ ఏఎంసీ చైర్మన్‌గా అబ్దుల్ హాది



**నిర్మల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

దసరా పండుగ వేళ నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నిర్మల్ రూరల్ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ గా ఉద్యమనేత లక్ష్మణచాంద మండల కేంద్రానికి చెందిన ఈటెల శ్రీనివాస్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా స్వర్ణ గ్రామానికి చెందిన అబ్దుల్ హాది, వైస్ చైర్మన్ గా బీరవెల్లి గ్రామానికి చెందిన లక్కడి శంకర్ రెడ్డి నియమితులయ్యారు. రెండు మార్కెట్ కమిటీలకు చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు మరో 16 మంది సభ్యులను నియమించారు. దీం ఈ సందర్భంగా నియామకమైన చేర్మెన్లు , డైరెక్టర్లు సిఎం రేవంత్ రెడ్డి , వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జీ సీతక్క, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ సర్వే

## ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

ఫ్యామిలిడిజిటల్ కార్డుల జారీ సర్వే ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. బుధవారం ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ఫార్మట్‌లో పూరించిన ప్రకారం తప్పులు లేకుండా ఆన్ లైన్ డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు.పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన ఏజెన్సీలలో అదిలాబాద్ రూరల్ లోహారా, గుడిహత్నూర్ మండలంలో గోండు హార్కాపూర్, ఇచ్చోడ మండలంలోని ఆడేగాం (బి) మున్సిపాలిటీ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన ఇంటింటి సర్వేలో వివరాలు, ఫొటో గ్రఫీ , ఆన్ లైన్ లో డేటా ఎంట్రీ, ఫ్యామిలీ ఫొటో అప్‌లోడ్, తదితర వాటి పై సమీక్షించి, ఆన్ లైన్ డేటా ఎంట్రీలో తప్పులు లేకుండా గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సిఇఓ, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.



### ఉల్లాసంగా.. ఉత్సాహంగా

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కలెక్టర్



**ఆదిలాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో బుధవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బతుకమ్మలకు పూజలు నిర్వహించి నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరై బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి నృత్యాలు చేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి,సబిత, సిబ్బంది పాల్గొన్నారు.

